క్లుప్తంగా

దుర్గమ్మకు ప్రతీ శుక్రవారం క్షీరాభిషేకం



క్షీరాభిషేకం అందుకోనున్న దుర్గమ్మ విగ్రహం

శృంగవరపుకోట: స్థానిక దేవీ జంక్షన్‌లో ఉన్న దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి ఇకపై క్షీరాభిషేకాలు జరగనున్నాయి. ఆలయం ప్రారంభం నుంచి అమ్మవారికి శరన్నవరాత్రులు, తదితర ప్రత్యేక సమయాల్లో కుంకుమ పూజలు మినహా అభిషేకాలు చేయలేదు. ఇటీవల దేవాలయ కమిటీ నిర్వాహకులు ఇకపై ప్రతీ శుక్రవారం అమ్మవారికి క్షీరాభిషేకం చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. దీంతో ఆదివారం ఆలయంలో అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని శాస్త్రోక్తంగా పూజాదికాలు చేసి ఏర్పాటు చేశారు.

ఆర్థిక సాయం



బాధితుడికి నగదు అందజేస్తున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు

చీపురుపల్లిరూరల్: మండలంలోని గచ్చలవలస గ్రామానికి చెందిన రొంగలి రాము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. వైద్యఖర్చుల నిమిత్తం నియోజకవర్గ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు బాధితుడి ఇంటికి ఆదివారం వెళ్లి రూ.15 వేల ఆర్థిక సహాయం చేశారు. నియోజకవర్గ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ బాధితుడు రాముది పేద కుటుంబం కావడంతో తమ వంతు సహాయం చేశామని, ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకురావాలని కోరారు. నాగులపల్లి నారాయణరావు,రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ జయంతి



రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

శృంగవరపుకోట: స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నేతలు ఆదివారం అర్పించారు. ఎస్.కోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడి బంగారునాయుడు, నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈసందర్భంగా బంగారునాయుడు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ నేతృత్వంలో భారత్‌ను ఒక విజన్ ఉన్న దేశంగా అభివృద్ధి పదంలో నడిపారన్నారు. హెచ్.నానాజీ. చీమల అచ్చిబాబు, రాపేటి గోవర్దన్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజయ గణపతికి ప్రత్యేక పూజలు



విజయగణపతికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన రామనారాయణంలో కొలువై ఉన్న విజయగణపతికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్ష ఆధ్వర్యంలో విజయగణపతికి స్నపనం, పంచామృతాభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

24న చలో విజయవాడ

విజయనగరం ఫూల్‌బాగ్: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చే యాలని కోరుతూ ఈనెల 24న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నట్లు సీఐటీయూ నాయకుడు ఎ. జగన్‌మోహన్‌రావు తెలిపారు. ఈ మేరకు స్థానిక కొత్తపేట, బుంగవీధి, స్టేడియంపేటలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కుమారి, పైడిరాజు, కృష్ణ,వంశీ పాల్గొన్నారు.

బస్సు బోల్తాపై ఆరా..

నెల్లిమర్ల రూరల్: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు బోల్తాపడిన ప్రమాదంపై ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ గదల బంగారమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండలంలోని కొండవెలగాడలో ఆదివారం ఆమె మాట్లాడుతూ, ప్రమాదం ఎలా జరిగిందో ఆరా తీసినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అక్కడి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. క్షతగాత్రులను, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు సోమవారం వెళ్తున్నట్లు చెప్పారు.

ఎన్నిక ఏదైనా వైఎస్సార్‌సీపీదే విజయం

- సంక్షేమం,అభివృద్ధికి పట్టంకడుతున్న ప్రజలు
- విలేకరుల సమావేశంలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెలే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీదే విజయమని, ఫలితాలు ఏక పక్షమని ఈనెల 19వ తేదిన జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాలతో తేట తెల్లమయ్యిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని దెందేరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆదివారం ఆయన విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి సీఎం వై.ఎస్. జగన్ మోహ న్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, ఆయనకు ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని అన్నారు. ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో కొత్తవలస, వేపా డ, ఎస్.కోట మండలాల్లోని పలు పంచాయతీల్లో 8 వార్డులకు ఉప ఎన్నికలు నిర్వహించగా..అన్ని స్థానాలనూ వైఎస్సార్‌సీపీ మద్దతుదారులే ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఫలితాలు వైఎస్సార్‌సీపీకే ఏకపక్షంగా రావడం తథ్య మన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ పక్షాన్న ఉన్నారని ఈ ఎన్నికలతో స్పష్టమైయిందన్నారు. తెలుగుదేశం పార్టీకి 2024 సార్వత్రిక ఎన్నికలే చివరివని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ ఇప్పటికైనా గౌరవ ప్రదంగా రాజకీ యాల నుంచి తప్పుకుంటే మంచిదని హితవుపలికారు. దెందేరు, గులివిందాడ సర్పంచ్‌లు జామి ఈశ్వరరావు, విరోతి వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ గౌరపల్లి శివ, నాయకులు మేలాస్త్రి అప్పారావు, డి.ఎం.నాయుడు పాల్గొన్నారు.

ప్రజాసేవ అదృష్టంగా భావించాలి

- గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



గంట్యాడ: ఎమ్మెల్యే అప్పలనరసయ్యతో సర్పంచ్ గౌతమి, ఇతర ప్రజాప్రతినిధులు

గంట్యాడ: ప్రజాసేవచేయడం అదృష్టంగా భావించాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. పెంటశ్రీరాంపురం పంచాయతీలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుతో సర్పంచ్‌గా గెలుపొందిన కరక గౌతిమి, వార్డు మెంబర్‌గా విజయం సాధించిన గేదల విజయ ఎమ్మెల్యే అప్పలనరసయ్యను విజయనగరంలోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజేతలకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పై ప్రజల్లో ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందన్నారు. సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులే వైఎస్సార్ సీ పీ అభ్యర్థుల విజయానికి దోహదపడ్డాయన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులనే ప్రజలు ఆదరిస్తార ని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని, వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు నారాయణమూర్తిరాజు, పెంటశ్రీరాంపురం ఎంపీటీసీ సిరపురపు శ్యామల, ఉప సర్పంచ్ కరక మహేష్, నాయకులు బోళం ఎర్నాయుడు, కరక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.35 లక్షలతో గొడౌన్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

గుర్ల: మండలంలోని గూడెం పీఏసీఎస్ పరిధిలో రూ.35 లక్షలతో గొడౌన్ నిర్మాణానికి పీఏసీఎస్ అధ్యక్షుడు రెడ్డి మురళీధరరావు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు ఆదివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గూడెం పీఏసీఎస్ ప్రగతిపదంలో దూసుకుపోతోందని, పీఏసీఎస్ ఏ-గ్రేడ్‌కు చేరుకోవడంతో సొసైటీ పరిధిలో సీఎస్‌సీ కేంద్రం, హెచ్‌పీ గ్యాస్ సరఫరా కేంద్రాలు మంజూరయ్యాయన్నారు. గూడెం సర్పంచ్ ఎజ్జిపరువు లక్ష్మణరావు, పీఏసీఎస్ డైరెక్టర్‌లు రఘుమండ సూర్యారావు, మీసాల సూరినాయుడు, నాయకులు తోట తిరుపతిరావు, రెడ్డి అప్పలనర్సయ్య, అట్టాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'స్పందన'

దత్తిరాజేరు: ప్రజాసమస్యల పరిష్కారవేదిక 'స్పందన' కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేయవచ్చని, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

అందుబాటులో ఎరువులు

దత్తిరాజేరు: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏఓ అనురాధ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమపరిధిలోని వీఏఏలను కలిసి ఆధార్ కార్డు జెరాక్స్ అందజేసి యూరియా, డీఏపీ ఎరువులను తీసుకోవచ్చని పేర్కొన్నారు. అధిక మోతాదులో ఎరువులను వినియోగించకుండా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల హవా

గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలు పంచాయతీల్లో వార్డు మెంబర్ స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు హవా చూపారు. చాలా స్థానాలు ఏకగ్రీవం కాగా, కొన్ని స్థానాలకు శనివారం ఎన్నిక జరిగింది. వీటిలోనూ మెజార్టీస్థానాలను గెలుచుకున్నారు. టీడీపీ మద్దతుతో పోటీ చేసిన వారిని చిత్తు చేశారు. ప్రజాసంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ప్రజలు ఉన్నారని ఈ ఎన్నికలతో నిరూపితమైందని పలువురు నాయకులు అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నెక్కల అచ్చమ్మ (ఏకగ్రీవం)
పంచాయతీ: కృష్ణారాయుడుపేట
వార్డు నంబర్: 3
మండలం: వేపాడ



పళ్లా గంగమ్మ
పంచాయతీ: లొట్లపల్లి
వార్డు నంబర్ : 10
మండలం: జామి



దొంతల అప్పలనారాయణ (ఏకగ్రీవం)
పంచాయతీ: ఒంపల్లి
వార్డు నంబర్: 2
మండలం: బొండపల్లి



కలిశెట్టి బంగారునాయుడు (ఏకగ్రీవం)
పంచాయతీ: కొండకిండాం
వార్డు నంబర్: 2
మండలం: బొండపల్లి



దాసరి కాంతమ్మ(ఏకగ్రీవం)
పంచాయతీ: మరువాడ
వార్డు నంబర్: 2
మండలం: బొండపల్లి



గేదెల విజయ
పంచాయతీ: పెంటశ్రీరాంపురం
వార్డు నంబర్: 2
మండలం: గంట్యాడ



కిలారి చిన్నయ్య
పంచాయతీ: జిన్నాం
వార్డు నంబర్: 5
మండలం: గజపతినగరం



గంట్యాడ గురునాయుడు (ఏకగ్రీవం)
పంచాయతీ: సాలిపేట
వార్డు నంబర్: 1
మండలం: గజపతినగరం



బుంగ అప్పలస్వామి (ఏకగ్రీవం)
పంచాయతీ: మరడాం
వార్డు నంబర్: 2
మండలం: దత్తిరాజేరు



బొత్స రాములమ్మ (ఏకగ్రీవం)
పంచాయతీ: పెదమానాపురం
వార్డు నంబర్: 11
మండలం: దత్తిరాజేరు



చుక్క భవాని (ఏకగ్రీవం)
పంచాయతీ: కాటకాపల్లి
వార్డు నంబర్: 2
మండలం: కొత్తవలస



కెంగం జ్యోతి (ఏకగ్రీవం)
పంచాయతీ: తుమ్మికాపల్లి
వార్డు నంబర్: 3
మండలం: కొత్తవలస



రెల్లి వరహాలు (ఏకగ్రీవం)
పంచాయతీ: గెద్దపువలస
వార్డు నంబర్: 8
మండలం: గరివిడి



రేవల్లి రమాదేవి (ఏకగ్రీవం)
పంచాయతీ: అలజంగి
వార్డు నంబర్: 5
మండలం: చీపురుపల్లి



కరణం రమేష్ (ఏకగ్రీవం)
పంచాయతీ: గొలగాం
వార్డు నంబర్: 8
మండలం: గుర్ల



మామిడి అచ్చియ్యమ్మ (ఏకగ్రీవం)
పంచాయతీ: కిల్తంపాలెం
వార్డు నంబర్: 9
మండలం: ఎస్.కోట



గేదెల ముత్యవమ్మ (ఏకగ్రీవం)
పంచాయతీ: శింగరాయి
మండలం: వేపాడ



ఇసరాపు శారద (ఏకగ్రీవం)
పంచాయతీ: వల్లంపూడి
వార్డు నంబర్: 7
మండలం: వేపాడ



శానాపతి జోగినాయుడు (ఏకగ్రీవం)
పంచాయతీ: వల్లంపూడి
వార్డు నంబర్: 4
మండలం: వేపాడ

ప్రతీ కుటుంబ సంతోషమే ప్రభుత్వ లక్ష్యం



మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: రాష్ట్రంలో ప్రతీ కుంటుంబం సంతోషమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లక్ష్యమని, పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షే మ పథకాలు అమలు చేయడంతో పాటు గ్రామాల్లో మౌలికసదుపాయాలు మెరుగుపరుస్తున్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని దెందేరు గ్రామంలో ఆదివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. గ్రామస్తులు కొందరు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సచివాలయ సిబ్బందితో నమోదు చేయించి త్వరలో పరిష్కరించాలని వారిని ఆదేశించారు. గ్రామంలో రూ.27 లక్షలతో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.అలాగే రూ .25 లక్షలతో కల్యాణ మండపం నిర్మిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు 249 రోజుల పాటు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించి, 64 వేల కుటుంబాలను కలిసి వారి సమస్యలను తెలుసుకుని వాటిలో 90 శాతంకు పైగా పరిష్కరించామని వివరించారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న దాఖలాలు దేశ చరిత్రలో లేదని, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు మాత్రమే గడప గడపకూ వెళుతున్నారని స్పష్టం చేశారు. గతంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నాయకులు చుట్టూ తిరిగేవారని, ప్రస్తుతం జగనన్న పాలనలో నాయకులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రభుతానికి ప్రజలంతా పదికాలాల పాటు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు గౌరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, దెందేరు, గులివిందాడ సర్పంచ్‌లు విరోతి వెంకటరమణ, జామి ఈశ్వరరావు, ఎంపీటీసీ వెలగల రమణ, పార్టీ నాయకులు మేలాస్త్రి అప్పారావు,పల్లా భీష్మ, పి.ఎస్.ఎన్.పాత్రుడు, బి.ఎ.నాయుడు, గొర్లె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే అన్ని విధాలా మేలు



గజపతినగరం: పిడిశీలలో నీమామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది



జామి: శిరికిపాలెంలో అంతరపంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది



వేపాడ : బొద్దాంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

జామి: పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయమే అన్ని విధాలామేలని ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది అన్నారు. మండలంలోని శిరికిపాలెం గ్రామంలో రైతులకు మామిడితోటల్లో ప్రకృతి వ్యవసాయ విధానం లో అంతర పంటలుగా చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయల సాగుపై ఆదివారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏ.కోటి, శరణ్, బోని రాము, గుడివాడ రమ, సరోజ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వరి క్షేత్రాలను ప్రకృతివ్యవసాయ సిబ్బంది ప్రకాశ్, వెంకటరావు సందర్శించారు. వరిలో చీడపురుగులు, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం వర్షాలు లేనందున ద్రవజీవామృతం పిచికారీ చేయాలని సూచించారు.

నీమామృతంతో చీడపీడల నివారణ

గజపతినగరం: నీమామృతంతో చీడ పీడలను నివారించవచ్చని ప్రకృతి వ్యవసాయ ఐసీఆర్పీ కర్రోతు సాయిసుధ అన్నారు. మండలంలోని పిడిశీల గ్రామంలో సర్పంచ్ పొండ్రంకి ప్రకాశ్ ఆధ్వర్యంలో రైతులకు నీమామృతం తయారీ, దాని వల్లకలిగే ప్రయోజనాలపై ఆదివారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏ.త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఉదారత



దాతలు అందజేసిన సీలింగ్‌ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్‌సెట్లు

విజయనగరం ఫూల్‌బాగ్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం కొప్పెర్ల (పూసపాటిరేగ)లో 1994 నుంచి 2002 వరకు చదువుకున్న విద్యార్థులు 28 సీలింగ్‌ఫ్యాన్లు, 50 ట్యూబ్‌లైట్లు సెట్లను ఆ పాఠశాలకు ఆదివారం అందజేశారు. పూర్వ విద్యార్థులను సమీకరించిన సోషల్ పీజీటీ సీతారామ్, మ్యాథ్స్ పీజీటీ కరుణాకరరావులను గురుకులాల జిల్లా సమన్వయకర్త టి పద్మజ అభినందించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

దోమలతోనే వ్యాధులు



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

విజయనగరం రూరల్: దోమలే అనేక వ్యాధులకు కారణమని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి మోపాడ జగదీష్ అన్నారు. అంతర్జాతీయ దోమల నివారణ దినం సందర్భంగా రాకోడు పీహెచ్‌సీ సిబ్బంది ఆదివారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు జగదీష్, శ్రావణి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

ప్రజలు ఇంటి పరిసరాలతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే దోమలను వృద్ధి చెందకుండా అడ్డుకోగలమన్నారు. దోమలతో డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ మాణిక్యం, పీహెచ్ఎన్ మాణిక్యం, పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.